సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 31/08/2020**

## <u>రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., పుణే, మహారాష్ట్రకు జారీచేసిన ఆదేశాల గడువు పొడిగింపు</u>

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (వారి ఆదేశాలు UBD.CO.BSD-I/D-28/12.22.218/2012-13 తేదీ ఫిబ్రవరి 21, 2013 ద్వారా), **రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., పుణే, మహారాష్ట్రను,** ఫిబ్రవరి 22, 2013 తేదీ పని ముగింపు వేళనుండి నిర్దేశాల పరిధిలోకి తెచ్చినది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి అదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, చివరన ఆగస్ట్ 31, 2020 వరకు పొడిగించబడింది.

2. రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సబ్-సెక్షన్ (1) సెక్షన్ 35 A (సెక్షన్ 56తో సహా), ద్వారా తమకు దఖలు పరచబడ్డ అధికారాలు వినియోగించి, పైన పేర్కొన్న ఆదేశాలు, నవంబర్ 30, 2020 వరకు బ్యాంకుకు వర్తిస్తాయని, DOR.CO.AID.No.D-15/12.22.218/2020-21, తేదీ ఆగస్ట్ 25, 2020 ద్వారా అదేశించడం జరిగిందని, ప్రజలకు తెలియజేయడమైనది. ఈ ఆదేశాలు తిరిగి సమీక్షించ వచ్చు.

3. కాలపరిమితి పెంచుతూ, జారీచేసిన ఆదేశాల ప్రతి, **రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., పుణే, మహారాష్ట్ర,** ఆవరణలో, ప్రజల సమాచారార్థం, ప్రదర్శించబడినది.

4. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక స్థితి గురించి రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

**(యోగేశ్ దయాల్)**

**పత్రికా ప్రకటన: 2020-2021/257**

చీఫ్ జనరల్ మానేజర్